ఆకాశవాణి హైదరాబాద్ విభాగం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ:25.06.2025 సమయం:1905 గంటలు

ముఖ్యాంశాలు

- దేశంలో అత్యవసర పరిస్థితి విధించి 50 సంవత్సరాల పూర్తయిన సందర్భంగా అప్పటి దురాగతాలను గుర్తు చేసుకుంటూ ఈరోజు సంవిధాన్ హత్య దివస్ ను పాటించారు.
- 3 వేల 626 కోట్ల రూపాయల ఖర్చుతో పూణే మెట్రో రైలు ప్రాజెక్టు రెండు దశ పనులు ప్రారంభించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.
- భారతదేశం నుంచి ఎగుమతులను పెంచేందుకు కీలక రంగాల్లో స్వావలంబన, ఎగుమతి పోటీతత్వం పెరగాల్సిన ఆవశ్యకత వుందని వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ అన్నారు.
- భారత వ్యోమగామి శుభాంశు శుక్లాతో సహా నలుగురు సభ్యుల బృందం ఆక్సియం-4 మిషన్ అమెరికాలోని ఫ్లోరిడాలో కెనడి అంతరిక్ష పరిశోధనా కేంద్రం నుంచి ఈరోజు బయల్దేరి వెళ్లింది.

**DIWAS**

1975 జూన్ 25న మన దేశంలో అత్యవసర పరిస్థితిని విధించి, రాజ్యాంగాన్ని అణగదొక్కిన సందర్భంగా అప్పటి దురాగతాలను గుర్తు చేసుకుంటూ ఈరోజు సంవిధాన్ హత్యా దివస్ పాటించారు. ఎమర్జెన్సీ పరిస్థితుల్లో ప్రాణ త్యాగం చేసిన వారికి, బాధితులకు నివాళులర్పించారు. జయప్రకాశ్ నారాయణ్, మురార్జీ దేశాయ్, అటల్ బిహారీ వాజ్ పాయ్, ఎల్.కె.అద్వాని తదితర నేతలను మీసా చట్టం కింద జైల్లో పెట్టారు. షా కమిషన్ రిపోర్టు ప్రకారం ఈ చట్టాన్ని విస్తృతంగా ఉపయోగించి, 35 వేల మందిని నిర్బంధించి, ఎటువంటి

విచారణ లేకుండా జైల్లో పెట్టారు. 2 లక్షల 20 వేల మందిని భారత జైళ్లల్లో బంధించారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోది ఆకాశవాణి మన్ కీ బాత్ కార్యక్రమంలో తన ఆలోచనలను పంచుకుంటూ... ప్రజాస్వామ్యం పట్ల ప్రజలు విశ్వాసాన్ని ప్రదర్శించారని అన్నారు.

21 నెలలు సాగిన ఎమెర్జెన్సీలో ప్రాధమిక హక్కులను కాలరాచారు. మీడియాకు నిర్బంధం విధించారు.

NSD

## EVE. PM-EMERGENCY BOOK

కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈరోజు న్యూఢిల్లీలో - ద ఎమెర్జెన్సీ డైరీస్ - ఇయర్స్ దట్ ఫోర్జ్ డ్ ఏ లీడర్ – అనే పుస్తకాన్ని విడుదల చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోది అప్పటి ఆర్.ఎస్.ఎస్ యువ ప్రచారక్ గా ఎమెర్జెన్సీకి వ్యతిరేకంగా చేసిన పోరాటం గురించి ఈ పుస్తకంలో వుంది. దేశంలో అత్యవసర పరిస్థితి విధించి, 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈరోజు సంవిధాన్ హత్యా దివస్ 2025 ను పాటిస్తున్న నేపథ్యంలో అమిత్ షా ఈ పుస్తకాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి - లోక్ తంత్ర జిందాబాద్ - యాత్రను జెండా వూపి ప్రారంభించారు. రాజ్యాంగ విలువలను, ప్రజాస్వామ్య హక్కులను ఎమెర్జెన్సీ కాలం నుంచి నేర్చుకోవలసిన పాఠాలను గురించి ప్రజల్లో అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో దేశ వ్యాప్తంగా ఈ యాత్ర కొనసాగుతుంది. ఈ సందర్భంగ మాట్లాడుతూ అమిత్ షా... ఎమెర్జెన్సీ కాలంలో అత్యాచారాలను ఎదుర్కొన్న వారి గురించి ప్రస్తావిస్తూ... అటువంటి ఎమెర్జీన్సీ కాల పరిస్థితులు పునరావృతం కాకుండా ప్రజలందరూ అవగాహన కలిగి వుండాలన్నారు. అప్పట్లో 25 ఏళ్ల యువకుడుగా వున్న మోది – ఇందిరాగాంధి నిరంకుశత్వాన్ని ఎదిరించారని, 2014లో అదే వ్యక్తి దేశానికే నాయకుడై, కుటుంబ పాలనను అంతమొందించారని అన్నారు.

(బైట్ అమిత్ షా)

ఎస్.ఎస్.డి.

## CABINET-BRIEFING

3 వేల 626 కోట్ల రూపాయల ఖర్చుతో పూణే మెట్రో రైలు ప్రాజెక్టు రెండు దశ పనులు ప్రారంభించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ప్రధానమంత్రి నరేంద్రమోది అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశం వివరాలను సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్వని వైష్ణవ్ వెల్లడిస్తూ... 12.75 కిలోమీటర్ల పొడవున విస్తరించే ఈ మెట్రో రైలు ప్రాజెక్టులో 13 స్టేషన్లు వుంటాయని, ఈ ప్రాజెక్టు ఐటి హబ్ లు, వాణిజ్య కేంద్రాలు, విద్యా సంస్థలు, ప్రజారవాణా వంటి సేవలందిస్తుందని తెలిపారు.

ఎస్.ఎస్.డి.

ఆకాశవాణి వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

## GOYAL-REVIEW MEETING

భారతదేశం నుంచి ఎగుమతులను పెంచేందుకు కీలక రంగాల్లో స్వావలంబన, ఎగుమతి పోటీతత్వం పెరగాల్సిన ఆవశ్యకత ఎంతైనా వుందని వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ అన్నారు. ఉత్పాదకత అనుసంధాన పథకాలపై మంత్రి సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఉత్పాదన పరిమాణంపై కాకుండా నాణ్యతా నైపుణ్యాలను పెంపొందించడంపై దృష్టి కేంద్రీకరించాలన్నారు. ఈ నేపథ్యంలో 14 కీలక రంగాల్లో PLI పథకం వివిధ దశల్లో పురోగతిలో వుందన్నారు. ఈ పథకం వల్ల లక్షా 76 వేల కోట్ల రూపాయల పెట్టుబడులు సమకూరాయని, 12 లక్షల ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు కలుగుతాయని చెప్పారు.

ఎస్.ఎస్.డి.

**NCC**

తెలంగాణ- ఆంధ్రప్రదేశ్ NCC విభాగం సమర్థంగా పనిచేస్తోందని, ముఖ్యంగా మహిళా కేడెట్లు చురుగ్గా పని చేస్తున్నారని NCC Director General లెఫ్టినెంట్ జనరల్ గుర్ బీర్ పాల్ సింగ్ చెప్పారు. హైదరాబాద్ లోని తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ NCC డైరెక్టొరేట్ ను ఆయన సందర్శించి కేడెట్స్ తో ముచ్చటించారు. ఎన్.సి.సి పట్ల బాలికలు ఆసక్తి కనబర్చడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గుర్ బీర్ పాల్ సింగ్ మాట్లాడుతూ... ఈ విభాగంలో నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమాలు, నూతన శిక్షణ పాఠ్య ప్రణాళిక సంతృప్తికరంగా వుందని అన్నారు. ఎన్.సి.సి శిక్షణలో సాంకేతిక పరిజ్ఞానం, డ్రోన్ ట్రైనింగ్ వంటి పాఠ్య ప్రణాళిక అమలు చేస్తున్నారని చెప్పారు.

MSL

**PM - MANN KI BAAT:**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని ఆలోచనలను దేశ, విదేశాల ప్రజలతో పంచుకునే మన్ కీ బాత్ ప్రసంగం ఈనెల 29 ఆదివారం ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారం అవుతుంది. ఇది ప్రతినెలా ప్రసారమయ్యే రేడియో కార్యక్రమంలో 123వ సంచిక. కాగా, ఈ కార్యక్రమం ఆకాశవాణి, దూరదర్శన్ మొత్తం నెట్‌వర్క్, AIR న్యూస్ వెబ్‌సైట్, కేంద్ర సమాచార, ప్రసార శాఖ YouTube ఛానెల్‌లలో కూడా ప్రత్యక్ష ప్రసారం అవుతుంది. హిందీ ప్రసంగం ముగిసిన వెంటనే తెలుగు అనువాదం ప్రసారం అవుతుంది.

NSD

**AXIOM-4**

భారత వ్యోమగామి శుభాంశు శుక్లాతో కూడిన నలుగురు వ్యోమగాముల బృందం ఈ మధ్యాహ్నం 12 గంటల 1 నిమిషానికి ఫ్లోరిడాలోని నాసా కెన్నడీ స్పేస్ సెంటర్ నుంచి ఫాల్కన్-9 రాకెట్ ద్వారా రోదసి యాత్రకు బయల్దేరి వెళ్లింది. అమెరికా కమాండర్ పెగ్గీ వైట్ సన్ నేతృత్వంలో భారత ఎయిర్ ఫోర్స్ గ్రూప్ కేప్టెన్ శుభాంశు శుక్లా, హంగేరి వ్యోమగామి -

టైబోర్ కపు, పోలాండ్ వ్యోమగామి - స్లావోజ్ వుజ్ నాన్ స్కీ ఈ అంతరిక్ష బృందం రోదసి యాత్రకు బయల్దేరింది. రోదసి నుంచి శుభాంశు శుక్లా ఒక సందేశం పంపిస్తూ... తాను ఎంతో ఆనందంతో రోదసి యాత్ర కొనసాగిస్తున్నానని అన్నారు. 41 ఏళ్ల తరువాత మన దేశం అంతరిక్ష యాత్ర కొనసాగిస్తోందని క్షణానికి 7.5 కిలోమీటర్ల వేగంతో భూప్రదక్షణ సాగుతోందని చెప్పారు.

కాగా, మన దేశం నుంచి 1984లో తొలిసారిగా అంతరిక్ష యాత్ర జరిపిన వింగ్ కమాండర్ రాఖేష్ శర్మ తరువాత, ఇప్పుడు శుభాంశు శుక్లా రెండవ వ్యోమగామి అయ్యారు.

NSD

**ROAD VICTIMS**

జాతీయ రహదారులపై ప్రయాణించే వారు ప్రమాదానికి గురైతే తక్షణ వైద్య సహాయం అందేందుకు నగదు రహిత రోడ్డు ప్రమాద బాధిత వైద్య సహాయ పథకాన్ని ప్రారంభించినందుకు తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ - కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి కృతజ్ఞతలు తెలిపారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సచివాలయంలో ఈరోజు ఒక సన్నద్ధత సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రోడ్డు భద్రత, అత్యవసర ఆరోగ్య రక్షణ విషయంలో ఈ పథకం ఒక కీలక ముందడుగని చెప్పారు.

PN

**CLOSING**

ఆకాశవాణి వార్తలు  ఇంతటితో సమాప్తం.... తిరిగి రేపు ఉదయం 7 గంటల 5 నిమిషాలకు జాతీయ వార్తలు వింటారు.